సూర్య
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
సోమవారం,5 ఫిబ్రవరి 2024 1

## డిప్యూటీ సిఎంతో వైసిపి ఎంపి అభ్యర్థి ఉమాబాల భేటీ



తాడేపల్లిగూడెం, మేజర్‌న్యూస్ : పార్లమెంట్ వైసిపి అభ్యర్థి,న్యాయవాది గూడూరి ఉమాబాల మర్యాదపూర్వకం గా ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణను ఆదివారం కలుసుకున్నారు. కాగానరసాపురం పరిధి లోనినియోజక వర్గాలగురించి ప్రాధమికంగాచర్చించారని సమాచారం.

## సిద్ధం సభ విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు



ఏలూరు,మేజర్‌న్యూస్ : సిద్ధం బహిరంగ సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీప్రసాద్ పేర్కొన్నారు.క్యాంపు కార్యాలయంలో ఆదివారం వారు మాట్లాడుతూ లక్షలాదిగా 3 ఉమ్మడి జిల్లాలలో 50 నియోజకవర్గాల నుంది వచ్చిన అశేష ప్రజానికానికి పార్టీ నాయకులకు కార్యకర్తలకు సిద్ధం కార్యక్రమ ము విజయవంతము కావటంలో మీ అందరి కృషి మరవలేనిది అని అన్నారు.సిద్ధం సభలో మీడియా కవరేజికి వచ్చిన మీడియా ప్రతినిదులపై జరిగిన అనూహ్య దాడికి చింతిస్తూ మీడియా ప్రతినిదులందరికి క్షమాపణలు పత్రికా ముఖంగా తెలియజేస్తున్నామని ఘంట పద్మశ్రీ ప్రసాద్ తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సెల్ అధ్యక్షులు ఘంట ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల అభివృద్ధి కనిపించదా...?

# ధర్మ ప్రచారం వినిపించదా..?

### విష ప్రచారంపై విరుచుకుపడిన డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొన్ని వందల కోట్ల రూపాయలతో జరుగుతున్న ఆలయాల అభివృద్ధి కనిపించదా...? ప్రధాన ఆలయాల ఆధ్వర్యంలో గత ఆరు నెలలుగా జరుగుతున్న ధర్మ ప్రచారం వినిపించదా...?అంటూరాష్ట్రఉపముఖ్యమంత్రి,దేవదాయ ధర్మదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తాడేపల్లి గూడెంలో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. వైసిపి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఆలయాలు అభివృద్ధి జరుగుతుంటే చూసి తట్టుకోలేక పోతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో ఆలయాలను పునర్ నిర్మించి ప్రారంభించామని చెప్పారు. సింహాచలం దేవస్థానానికి సంబంధించి అంతకుముందు ట్రస్ట్ అవకతవకలకు పాల్పడి నందున ప్రభుత్వం చర్యలు తీసుకుందని స్పష్టం చేశారు.తెలుగుదేశం హయాంలో చంద్రబాబు విజయవాడ నగరం నడిబొడ్డున 40 గుళ్ళు పడగొట్టిన దానిగురించి, దుర్గమ్మ గుడిలో అర్ధరాత్రి క్షుద్ర పూజలు చేయించిన దానిగురించి "ఆనాడు" ఎందుకు మాట్లాడలేదని మంత్రి కొట్టు ప్రశ్నించారు.వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో అర్చక స్వాములు జీతాలను రూ.5 నుంచి 10వేలకు, పది నుంచి రూ.15,625 రూపాయలకు పెంచిన ఘన చరిత్ర తమ ప్రభుత్వానిదని దేవాదాయమంత్రి కొట్టు సత్యనారాయణ ఉద్ఘాటించారు. తెలుగుదేశం హయాంలో కేవలం 1621 ఆలయాలకు మాత్రమే నిత్య ధూప దీప నైవేద్యం స్కీము అమలయ్యేదని, వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నేడు సుమారు 6 వేల ఆలయాలకు ఈ స్కీమును వర్తింప చేశామని చెప్పారు. 550 కోట్ల రూపాయలు సిజిఎఫ్ నిధులు వెచ్చించి ఆలయాల పునర్నిర్మాణం, కొత్త ఆలయాలు నిర్మాణంచేపట్టామ న్నారు .ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో గుడి లేనిఊరు ఉండకూడదనే లక్ష్యంతో 360 కోట్ల రూపాయలు శ్రీవాణి ట్రస్ట్ నిధులతో 3600 ఆలయాలు నిర్మాణం చేపట్టామని మంత్రి కొట్టు వివరించారు. విజయవాడ దుర్గమ్మ గుడిని 225 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. అలాగే 215 కోట్ల నిధులతో శ్రీశైలం దేవస్థానం అభివృద్ధి పనులు చేపట్టా మన్నారు. సాల మండపాలు, క్యూ కాంప్లెక్స్‌లు, భక్తులు వసతికి గదులు నిర్మిస్తున్నామన్నారు.ఇప్పటికే 250 గదులతో నిర్మించిన గణపతి సదన్ ను ప్రారంభించామని, 400 గదులతో మరొక భవనం నిర్మాణం జరుగుతుందన్నారు.ఇదే విధంగా శ్రీకాళహస్తి, అన్నవరం, కాణిపాకం, సింహాచలం, ద్వారకాతిరుమల తదితర ప్రధాన ఆలయాలను కొన్ని వందల కోట్ల రూపాయలు వెచ్చించి పెద్ద ఎత్తున వైకాపా ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందన్నారు. చంద్రబాబు దృష్టిలో ప్రజలు కేవలం ఎన్నికల సమయంలో ఓటు వేసే యంత్రాలు మాత్రమేనని మంత్రి కొట్టు విమర్శించారు. ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్ కుమార్, యూత్ లీడర్ కొట్టు విశాల్ పాల్గొన్నారు.

# నేడు చింతలపూడికి చంద్ర బాబు రాక

### 'రా కదలిరా' బహిరంగ సభ
### వైసీపీ ఎమ్మెల్యే ఎలీజా పయనం ఎటు?
### ఈ వేదికపై ఎమ్మెల్యే అభ్యర్థిని ప్రకటిస్తారా? అనే ఉత్కంఠత!



**ఏలూరు,సూర్యబ్యూరో:** తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 5వ తేదీ సోమవారంసాయంత్రం3గంటలకుఏలూరుజిల్లాలోని చింతల పూడిలో జరిగే 'రా కదలిరా' బహిరంగ సభకు హాజరవుతున్నారు. ఈశ్వర విజయవంతానికి గత వారం రోజుల నుండి ఘంటా మురళి రామకృష్ణ, మాగంటి బాబు, గన్ని వీరాంజనేయులు తో పాటు జిల్లాలోని ఏడు నియోజకవర్గాల నాయకులు కృషి చేస్తున్నారు. జిల్లావ్యాప్తంగాజనసమీకరణకు అన్ని నియోజకవర్గాల ఇన్చార్జిలు కృషి చేస్తున్నారు. అదేవిధంగా జిల్లాలోని జనసేన నాయకులు కార్యకర్తలుభారీగాతరలిరావడానికి సమాయత్తమవుతు న్నారు. కాగా ఆదివారం గుంటూరు జిల్లా మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చంద్రబాబుతో రెండుసార్లు. భేటీ అయ్యారు. వారిద్దరి మధ్య రాత్రి 11 గంటల వరకు చర్చలు సాగాయి. అభ్యర్థుల ఎంపిక, ఉమ్మడి ఎన్నికల ప్రణాళిక గురించి సుధీర్ గంగా ఇద్దరు అగ్ర నాయకులు చర్చించారు. దాదాపుగా వారిద్దరి మధ్య సీట్ల ఒప్పందం ఖరారైనట్టు సమాచారం. కాగా చింతలపూడి లో జరిగే సభలో చింతలపూడి అభ్యర్థితో పాటు, ఈ జిల్లాలో సీట్లు ఏమైనా ప్రకటిస్తారా? అని ఉత్కంఠత అటు తెలుగుదేశం ం జనసేన పార్టీల నాయకుల మధ్య కొనసాగుతోంది. ఇదిలా ఉండగా వైసీపీ స్థానిక ఎమ్మెల్యే ఎలీజా శనివారం వైసీపీ అధినేత,ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాల్గొన్న దెందులూరు సిద్ధం సభకు హాజరు కాకపోవడం చర్చ నియాంశంగా మారింది. ఎమ్మెల్యే ఎలీజా వ్యూహం ఏమిటో ఎవరికి అర్థం కాని పరిస్థితి కనిపిస్తోంది. ఒకవేళ చంద్రబాబును ఆయన ఏమైనా కలుస్తారా? వైసీపీలోనే కొనసాగుతారా?అని ఆసక్తి అటు వైసీపీ ఇటు తెలుగుదేశం జనసేనలో చర్చనీయాంశంగా మారింది.

## మద్యం బాటిళ్లు తరలిస్తున్న కార్ సీజ్

### కారులో ఉన్న 48 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్న ఎస్ఐ చంద్రశేఖర్

**జీలుగుమిల్లి, మేజర్‌న్యూస్:** ఆంధ్ర – తెలంగాణ సరిహద్దు తనిఖీ కేంద్రం వద్ద ఆదివారం వాహనాల తనిఖీలలో మద్యం బాటిల్ తరలిస్తున్న కారును గుర్తించి సీజ్ చేసి 48మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని ఒక వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐవి చంద్ర శేఖర్ తెలిపారు.

## మీడియాపై దాడి దుర్మార్గం

### : మాజీ మంత్రి పితాని సత్యనారాయణ



పెనుగొండ,మేజర్‌న్యూస్:ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని దెందు లూరులో జరిగిన సిద్ధం సభలో ప్రజాస్వామ్యంలో మీడియా స్వేచ్ఛను హరిస్తూ పాత్రికేయులపై వైసిపి కార్యకర్తలు దాడిని మాజీ మంత్రి పితాని సత్యనారాయణ ఖండించా రు. విమర్శలను జీర్ణించుకోలేని అధికార పార్టీ పాత్రికేయులపై దాడులు చేస్తుందని ఆరోపించారు. జర్నలిస్ట్ లోకానికి తక్షణమే క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఎమ్మెల్యే ముదునూరి బినామీ పేర్లతో 200 ఎకరాల కొనుగోలు

**- బియ్యపు తిప్ప హార్బర్ పేరుతో భూములు హాంఫట్**
**మాజీ ఎమ్మెల్యే బండారు ఆరోపణ**



**నరసాపురం రూరల్,మేజర్‌న్యూస్ :**సిఎం జగన్, ఎమ్మెల్యే ప్రసాదరాజు రూ. 3,200 కోట్లతో చేసిన శంకుస్థాపన పనులన్నీ మోసమేనని మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు అన్నారు. ఆదివారం వేములదివి గ్రామంలో బియ్యపుతిప్ప హార్బర్, నల్లి క్రీక్, అవుట్ ఫాల్ స్లూయిజ్ ప్రాంతాలను వందలాది టిడిపి జనసేన పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి 50 కార్లతో నరసాపురం పట్టణం పురవీధుల గుండా వేములదివి వరకు భారీ ర్యాలీగా వెళ్లి పరిశీలించారు.ఈసందర్భంగా బండారు మాధవ నాయుడు మాట్లాడుతూ అభివృద్ధిపేరుతో చీఫ్‌విప్, ముదునూరి ప్రసాదరాజు ప్రజలను మోసం చెయ్యటమే కాకుండా, అభివృద్ధి పనుల పేరిట ఆర్థిక లబ్ది పొందుతున్నారని అన్నారు. హార్బర్ పేరుతో ప్రజలను మోసంచేసి హార్బర్ పరిసర ప్రాంతాలలో బినామీ పేర్లతో 200 ఎకరాలు కొనుగోలు చేశారని అన్నారు. జిల్లా కేంద్రం తరలి పోయినదానిని తలదన్నే అభివృద్ధి నరసాపురం నియోజకవర్గంలో చేస్తాను అని ప్రగల్బలు పలికి 2022 నవంబర్‌లో సిఎం జగన్ తీసుకువచ్చి రూ. 3,200 కోట్ల అభివృద్ధి పనులకు బటన్ నొక్కి 14 నెలలు గడిచినా ఎమ్మెల్యే ప్రజలను మోసం మభ్య పెడుతున్నారని అన్నారు. పైగా నేను శంకుస్థాపన, కొబ్బరికాయ కొట్టిన పనులు పూర్తిచేసి అక్కడ నుండే మాట్లాడతాను అని ఎమ్మెల్యే ప్రసాదరాజు పత్రిక ముఖంగా తెలిపారని అన్నారు.ఎమ్మెల్యే చెప్పే అభివృద్ధి ప్రజలను పంచే కర్ర పత్రాలకే పరిమితమని అన్నారు. టిడిపి హయాంలో అప్పటి సీఎం చంద్రబాబు నాయుడుని కలిసి బియ్యపుతిప్ప హార్బర్‌కు ఫిష్ ల్యాండింగ్ సెంటర్ నిర్మాణానికి రూ.13.58 కోట్లు మంజూరు చేయించి అప్పటి పంచాయితీ రాజ్ శాఖ మంత్రి నారాలోకేష్‌తో శంకుస్థాపన చెయ్యటం జరిగిందని అన్నారు. ఆనిధులతో పనులు చేయిస్తే ఆయనకు లబ్ది ఉండదనీ, ప్రతిపక్షంకు పేరు వస్తుందని దుర్మార్గపు ఆలోచనతో పనులు నిలుపుదల చేసారన్నారు. హార్బర్ నిర్మాణ పేరుతో రూ. 429.43 కోట్ల తో శంకుస్థాపన చేశారు తప్ప ఏపని మొదలు కాలేదన్నారు. అలాగే టిడిపి హయాంలోమంజూరు చేసిన పనులునల్లి క్రీక్ పనులు అపివెయ్యటం వల్ల సుమారు 4500 ఎకరాలకు నీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. బియ్యపుతిప్ప హార్బర్, నల్లి క్రీక్, కుక్కిలేరు డెడ్జింగ్ పనులు, బియ్యపుతిప్ప అవుట్ ఫాల్ స్లుయిజ్ పనులను వెంటనే మొదలు పెట్టాలని డిమాండ్ చేశారు. ప్రజలను మభ్య పెట్టి మోసం చేసేఎమ్మెల్యే ప్రసాదరాజు లాంటి వ్యక్తులకు ప్రజలు బుద్ధి చెప్పాలని అన్నారు.

## అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం

### కన్నుల పండువుగా రాచపట్నం వరాహపట్నం మధ్య విగ్రహం ఆవిష్కరణ
### –శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషన్‌రాజు, ఎమ్మెల్యే డిఎన్ఆర్, ఎమ్మెల్సీ జయ మంగళ హాజరు





కైకలూరు,మేజర్‌న్యూస్ : కైకలూరు మండలం రాచపట్నంవరహాపట్నం ఈ రెండు గ్రామాల్ని జంట నగరాలుగా స్థానికులు పిలుస్తారు. ప్రధాన కూడలిలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని నెలకొల్పాలని సుదీర్ఘంగా రెండు గ్రామాల ప్రజలు ప్రయత్నం చేసిన కొన్ని పరిస్థితులు కారణంగా కార్యరూపం దాల్చలేదు. ఆదివారంస్థానిక ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆయాగ్రామాలచిరకాలస్వప్నం నెరవేరటంతో గ్రామాల్లో సంబరాలు ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నాయకులకు స్వాగతం పలికి, వారితో కలిసి మేళ తాళాలతో భారీగా ఊరేగింపు నిర్వహించి, సభ ప్రాంగణముకు చేరుకున్నారు.ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషన్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి విగ్రహ ఆవిష్కరణ చేసి పూలమాలల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఒక్కసారిగా జై భీమ్ జై భీమ్ నినాదాలతో సభ ప్రాంగణం మారుమోగింది.. చదువుతోనే విజ్ఞానం వస్తుంది చదువుతూనే వివేకం వస్తుంది, ఆ చదువుతోనే సమాజం.. సమానత్వం వస్తుందనే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు, సిద్ధాంతాలను జగన్ ప్రభుత్వం ముందుకు తీసుకువెళుతోందని శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేను రాజు అన్నారు. నాడు.. నేడు కార్యక్రమాల ద్వారా పాఠశాలల రూపు రేఖలు మార్చి విద్య బోధన, ట్యాబ్ లు అందించి ఉత్తమ విద్యార్థులుగా తయారు చేస్తున్న మన నాయకులు జగనన్న అయితే ఇక్కడ డిఎన్ఆర్ నిజమైన అంబేద్కర్ ఆశయ వాదులు అని అటువంటి నాయకులను మనమందరం గుండెల్లో పెట్టుకోవాలని శాసనమండలి చైర్మన్ మోషేన్ రాజు పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా మన అందరమూ ఉండాలని, మరొకసారి జగనన్న ని ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఏలూరు పార్లమెంట్ సభ్యులు కోటగిరి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రజలారా మేల్కొండి అని అంబేద్కర్ చూపుడు వేలు చూపిస్తుంది ఇక్కడ మాత్రం జగనన్న నెరవేరుస్తున్నారు. నాకు చాలా తృప్తిగా ఉందని, ప్రజలందరికీ సమాన న్యాయం అందించటమే వైయస్సార్సీపి ప్రభుత్వం లక్ష్యమని ఇటువంటి ప్రభుత్వంలో పనిచేస్తున్నందుకు నేను గర్వపడుతు న్నానని పేర్కొన్నారు. శాసనమండలి సభ్యులు జయ మంగళ వెంకటరమణ మాట్లాడుతూ ముఖ్యంగా యువత అంబేద్కర్ ఆశయ సిద్ధాంతాలను స్ఫూర్తిగా తీసుకుని భవిష్య త్తు తరాల వారికి ఒక మార్గదర్శకులుగా ఉండాలని అన్నారు.రాష్ట్ర నాయకులు బొద్దు నోబుల్, సయ్యపరాజు గుర్రాజు, జడ్పిటిసి బేబీ, బొర్రా సత్యవతి, గ్రామ సర్పంచులు ఉప్పలపాటి నాగమణి, అల్లూరి మంగారావు, ఎంపీటీసీ పందు గాంధీప్రసాద్,కృష్ణవేణి,ఆంజనేయులు, అంబేద్కర్ విగ్రహ కమిటీ సభ్యులు, అంబేద్కర్ యూత్ ప్రజలు పాల్గొన్నారు.

# వామ్మో ...పులి !

### కొవ్వాడలో వీర విహారం
### - ఆవును చంపిన జంతువు
### -ప్రజలు అప్రమత్తంగా ఉండాలని
### ఆటవీ శాఖ అధికారుల సూచన



**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్ :** ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలం కొవ్వాడ గ్రామానికి చెందిన కుంజం కొవ్వాడయ్య కు చెందిన ఆవుల మందలో ఒక ఆవును వేటాడిన పెద్ద పులి ఆవుని చంపి–సగం తిన్న పులి ఆవు కళేబరాలను చూసి విలపించిన రైతు కొవ్వాడయ్య ఉదయం ఆవులకు మేత వేయడానికి వెళ్లిన రైతు సోదరుడు కుంజం రాజు.ఆవు ఎంతకూ కనపడక పోవడంతో వెతుకులాట క్రమంలో.ఆవు కళేబరాన్ని చూసి బెంబేలెత్తిన రైతు సోదరుడు క్షేత్ర స్థాయిలో పులి జాడ కోసం ఎప్పటి మాదిరిగా అటవీ సిబ్బంది వెతుకులాట. ఎట్టకేలకు కొవ్వాడ రిజర్వ్ ఫారెస్ట్ లోకి పెద్దపులి ఎంత దూరంలో దాని ప్రయాణం అన్న దాని పై ఫారెస్ట్ అధికారులు, సిబ్బంది ఆరా చంపేసిన ఆవు కళేబరం దగ్గరకు మళ్లీ అది వెనక్కి వచ్చే అవకాశం ఉందా అన్నది ఉత్కంఠ రేపుతోంది. పూర్తి సమాచారం అధికారుల ద్వారా తెలియాల్సి ఉంది. బుట్టాయిగూడెం మండలము కొవ్వాడ గ్రామ పంచాయితి పరిధిలోని కొవ్వాడ గ్రామ పరిసరాలలో పులి పాదముద్రికలు గుర్తించడమైనదని డిఎఫ్‌వో రవీంద్ర ధామ తెలిపారు. కావునకొవ్వాడ సమీపగ్రామాలైన రాజవరం, యర్రయిగూడెం, కామయ్యకుంట, లంకాలపల్లి, నాగన్నగూడెం,బండార్లగూడెం, పందుగూడెం,కోపల్లి, వీరన్నపాలెం, డిప్పకాయలపాడు,కన్నాపురం గ్రామ ప్రజలు కూడ అప్రమత్తముగా ఉండవలసినదిగా ఆయన కోరారు.పులి తిరుగు ప్రయాణములో ఉన్నట్లుగా పాదముద్రికల ద్వారా గుర్తించియున్నారన్నారు. ఆటవీశాఖ సదరు పులి సంచరించే ప్రాంతానికి అన్నివైపుల చుట్టూ 10 కి.మీ.దూరంలో ఉన్న సుమారు 10 గ్రామాల ప్రజలను అప్రమత్తముచేయుటకు మైకు ద్వారా ప్రచారము చేయడమైనదన్నారు. ఎన్.టి.పి.ఎ.న్యూఢిల్లి వారి సూచనలతో కెమారాలు,నిరంతరము పులి కదలికలను తెలుసుకొనుటకు టీములు ద్వారా పెట్రోలింగ్ చేయుచున్నారన్నా రు.మైకు ద్వారా సదరు పైన తెలిపిన చుట్టుప్రక్కల గ్రామాలకు చెందిన ప్రజలకు తగు జాగ్రత్తలు,సూచనలు చేస్తూ అప్రమత్తముగా ఉండవలసినదిగా అటవీశాఖ అధికారి తెలిపారు.

# మళ్లీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీదే విజయం

### కొల్లూరి పద్మావతి వర్ధంతి సభలో ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్, ఎమ్మెల్యే తెల్లం బాలరాజు, పోలవరం ఇన్చార్జి తెల్లం రాజ్యలక్ష్మి వెల్లడి





**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో 2024లో జరగబోయే ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారం తధ్యమని ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయబోతున్నట్లు ఎమ్మెల్సీ కవరు శ్రీనివాస్, పోలవరం శాసనసభ్యులు తెల్లం బాలరాజు ఆశ భావం వ్యక్తం చేశారు. ఆదివారం దర్భ గూడెం సొసైటీ అధ్యక్షులు కొల్లూరి రాంబాబు సతీమణి కొల్లూరి పద్మావతి రెండవ వర్ధంతి సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవూరు శ్రీనివాస్, పోలవరం శాసనసభ్యులు తెల్లం బాలరాజు, పోలవరం వైసీపీ ఇన్చార్జ్ తెల్లం రాజ్యలక్ష్మి పాల్గొన్నారు. అనంతరం గ్రామపంచాయతీ పరిధిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశారు. తొలిత లక్ష్మీపురం గ్రామంలోని కొల్లూరిరాంబాబు నివాసంలో ఎమ్మెల్సీ కవూరు శ్రీనివాస్ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు ఇంచార్జ్ తెల్లం రాజ్యలక్ష్మి కొల్లూరు పద్మావతి కి చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే గ్రామంలో మంచినీటి కొరత లేకుండా 56వేల లీటర్ల వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి సెయింట్ పీటర్ అండ్ పౌలు ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు కొల్లూరి రాంబాబు సతీమణి కీర్తిశేషులు కొల్లూరి పద్మావతి, కుమారుడు దివంగత కొల్లూరు ప్రసాద్ పేరున కొల్లూరి రాంబాబు సొంత నిధులతో స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు మంచినీటి సదుపాయం కోసం నూతనంగా ఏర్పాటు చేసిన బోరును ప్రారంభించారు. అలాగే లక్ష్మీపురం ఆంజనేయస్వామి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంక్ ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న సంక్షేమం అభివృద్ధి మళ్లీ రాష్ట్రంలో అధికారం తెచ్చి పెడుతుందని అన్నారు.రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులను ప్రజలంతా ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సున్నం ఉషారాణి, ఉప సర్పంచ్ కేతిరెడ్డి రాఘవరెడ్డి, ఎంపీటీసీ సున్నం సురేష్, సచివాలయ కన్వీనర్ పైడిమర్ల జగన్మోహన్ రెడ్డి, గుర్రాల సురేష్, కుమ్మరపల్లి ప్రకాశం, పొంగులేటి సత్యవతి, కొప్పుల చౌదరారెడ్డి, అబ్బ దాసరి నాగశేషు, జాల పెద్దిరాజు, పరెడ్డి పిచ్చిరెడ్డి, పి ప్రసాద్ రెడ్డి, శిలపరెడ్డి వెంకటరెడ్డి, దుర్గారెడ్డి, అంబటి పుల్లారెడ్డి, వార్డు నెంబర్లు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యుల సేవా గుణం చాలా గొప్పది

### హోం మంత్రి తానేటి వనిత





**ఏలూరు,మేజర్‌న్యూస్:** సమాజంలోఆర్య,వైశ్యులు సేవా కార్యక్రమాల్లో ముందుంటారని వారి సేవా గుణాన్ని రాష్ట్ర హోం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత కొనియాడారు. అన్ని దానాలలో వారు ముందుంటారని అభినందించారు. ఏలూరులో సి.ఆర్. రెడ్డి కాలేజి ఆడిటోరియం లో ఆదివారం నిర్వహించిన ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు అర్బన్ జిల్లాల ఆర్య వైశ్య సంఘం అధ్యక్ష, కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవానికి హోం మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అధ్యక్ష, కార్యవర్గ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం లక్కిడ్రిప్ డ్రా తీసి.. విజేతలకు బహుమతులు అందించారు.ఈసందర్భంగాహోంమంత్రి మాట్లాడుతూ .. తాను ఆర్య, వైశ్యుల ఇంటి బిడ్డని తెలిపారు. కొవ్వూరు, గోపాలపురం నియోజకవర్గంలోని ప్రతిఆర్యవైశ్య కుటుంబ సభ్యులతో సత్సంబంధాలు ఉన్నాయని తెలిపారు. గోపాలపురం నియోజకవర్గం కి చెందిన వెలగా శ్రీరామమూర్తి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఆర్యవైశ్య సంఘానికి అధ్యక్షునిగా ఎన్నిక కావడం సంతోషకరమన్నారు. ఆయనకు హోంమంత్రి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఆర్యవైశ్యులకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆర్యవైశ్యుల ఇష్టదైవం కన్యకాపరమేశ్వరి ఆశీస్సులు అందరి పై ఉండాలని, వారి వ్యాపార అభివృద్ధి చెంది సమాజానికి మరిన్ని సహాయం చేయాలని హోంమంత్రి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆర్య వైశ్య సంఘం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వాసవి సేవాదళ్ జిల్లా అధ్యక్షులుగా ఇమ్మడి రత్నాజీ ఏకగ్రీవం



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** పెద్దలపై గౌరవము ప్రజాసేవ పెద్ద చిన్న తారతమ్యం లేకుండా అందర్నీ కలుపుకుని వెళ్లే మనసు కలిగిన వ్యక్తి ఇమ్మడి రత్నాజీ కి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వాసవి సేవాదళ్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా స్థానిక వైష్ణవి ఫంక్షన్ హాల్ నందు పలువురు ఆయనకు దృశ్యాలువాను కప్పి పుష్పగుచ్చని అందించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూరాకుల బుజ్జి, గువ్వల మావుళ్ళరావు, కనగార్ల ఉమామహే శ్వరరావు, గువ్వల నాగచంద్రం, రావెళ్ల పనింద్ర, రాచప్రోలు బాలరాజు, రామా రావు, కొత్త పల్లి సుబ్బారావు, వీసం నాగబాబు,రేవూరి వెంకటేశ్వరరావు, మట్టపర్తి రామకృష్ణ, గోరింట్ల గిరి, తాడేపల్లి సుబ్బారావు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలు చేసిన నూతన ఎస్ఐ ఎస్.సతీష్



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** ద్వారకాతిరుమల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్‌గా ఎస్ సతీష్ బాధ్యతలు స్వీకరించారు. ముందుగా చిన్న వెంకన్న దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.అనంతరం ఆయన స్టేషన్ బాధ్యతలను స్వీకరించారు.బదిలీలలో భాగంగా కొవ్వూరు రూరల్ పోలీస్ స్టేషన్ నుండి ద్వారకాతిరుమల పోలీస్ స్టేషన్ ఎస్సైగా వచ్చినట్లు స్టేషన్ వర్గాలు తెలియపరిచాయి.పవిత్ర పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమలలో ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు అలాగే పేకాట కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై సతీష్ తెలిపారు.

# ప్రజల ఇంటి వద్దకే పాలన అందిస్తున్న జగన్

నూతన సచివాలయం ప్రారంభం

కొయ్యే మోషన్ రాజు,ఎమ్మెల్యే డిఎన్ఆర్, ఎంపీ కోటగిరి శ్రీధర్ బాబు, ఎమ్మెల్సీ జయ మంగళ





**కైకలూరు, మేజర్‌న్యూస్:** గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్నికి నిజమైన అర్థం చేకూరుస్తూ గ్రామంలోని ప్రతి ఇంటి వద్దకే పాలను అందిస్తూ జగన్ సహకారం చేస్తున్నారని, అటువంటి నాయకులను ఆదరించడం మన అందరి కర్తవ్యమని శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషన్ రాజు పేర్కొన్నారు.ఆదివారం కైకలూరు మండలం వరాహాపట్నం గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన 43.60 లక్షల నిధులతో గ్రామ సచివాలయం భవనమును 20.80 లక్షల నిధులతో వైయస్ఆర్ గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవనములకు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి శిలాఫలకములను ఆవిష్కరించారు. తొలుత అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో జరిగిన భారీ ర్యాలీ తో వరాహపట్నం చేరుకున్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీలు కురేళ్ళ బేబీ, బొర్రా సత్యవతి, ఏఎంసి చైర్మన్ చేబోయిన వీర్రాజు, రాష్ట్ర నాయకులు సయ్యపురాజు గుర్రాజు, బొడ్డు నోబుల్, గ్రామ సర్పంచ్ ఉప్పలపాటి నాగమణి, ఎంపీటీసీ పండు గాంధీ ప్రసాద్, ఉప సర్పంచ్ గంగుల ఆంజనేయులు అల్లూరి మంగారావు, ఉప్పలపాటి జయదేవ్, అంబేద్కర్ యువత, గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## మీడియా ప్రతినిధులపై వైసిపి దాడికి బడేటి చంటి ఖండన



ఏలూరు,మేజర్‌న్యూస్ : దెందులూరులో జరిగిన సిద్ధం సభలో సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి సమక్షంలో మీడియా ప్రతినిధులపై వైసీపీ కార్యకర్తలు విచక్షణారహితంగా దాడికి పాల్పడటం బాధాకరమని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గటిడిపిఇన్చార్జి బడేటి చంటి పేర్కొన్నారు. వైసీపీ పాలనలో అన్ని వర్గాలపై దాడులు జరుగుతున్నాయని, తాజాగా మీడియాపై కూడా దాడులకు తెగపడటం వైసీపీ రాక్షస పాలనకు అద్దం పడుతుందని ఆయన అన్నారు.

మీడియా జర్నలిస్టు సోదరులపై దాడులకు పాల్పడిన వైసిపి కార్యకర్తలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంత దారుణం జరుగుతున్నా వైసీపీ నాయకులు స్పందించకపోవడం దారుణమని బడేటి చంటి పేర్కొన్నారు.

## చెక్కపల్లిలో తపన ఫౌండేషన్ ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం



ముసుమూరు, మేజర్ న్యూస్:గ్రామీణ ప్రాంత మహిళలు స్వయం ఉపాధి పొందేందుకు తపన ఫౌండేషన్ ద్వారా ఉచిత కుట్టు శిక్షణా కేంద్రాన్ని ముసునూరు మండలం చెక్కపల్లి గ్రామంలో తపన ఫౌండేషన్ వ్యవస్థాపకులు గారపాటి చౌదరి సతీమణి గారపాటి రేణుక ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో చెక్కపల్లి గ్రామ సర్పంచ్ తల్లి బోయిన రాధిక మాట్లాడుతూ కుట్టు శిక్షణ పొందడం ద్వారా మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశం ఏర్పడుతుందని అని, తపన ఫౌండేషన్ వ్యవస్థాపకులు గారపాటి చౌదరి సామాన్య కుటుంబంలో పుట్టి ఉన్నత స్థాయికి ఎదిగి తన వంతు సమాజానికి సేవ చేయాలనే ఆలోచనతో 2008 నుండి తపన ఫౌండేషన్ ద్వారా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించటం సామాన్య విషయం కాదన్నారు. మూడు నెలల పాటు నిర్వహించే ఈ ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రతి మహిళా సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి దిశగా అడుగులు వేయాలని గారపాటి రేణుక కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ కాటేపల్లి పుష్పావతి, ముసునూరు మండలం మాజీ జెడ్పిటిసి చిలుకూరి వెంకటేశ్వరరావు, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నేత 'నరిసే' కుటుంబ సభ్యులకు అగ్ర నేత రఘురాం పరామర్శ



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్** బిజెపి పార్టీ కేంద్రనాయకులు పురిగళ్ళ రఘురామ్ బిజెపి పశ్చిమగోదావరి జిల్లా ఉపాధ్యక్షులు నరిశే సోమేశ్వరరావు ను తాడేపల్లిగూడెంలోని తన నివాసానికి వెళ్లారు. ఇటీవల పరమపదించిన సోమేశ్ తండ్రి కీర్తిశేషులు నరిశే వీర్రాజు చిత్రపటం వద్ద పుష్పగుచ్చాన్ని ఉంచి నివాళులు అర్పించారు.అనంతరం నరిసే సోమేశ్వరావుని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నరిసే వీర్రాజు తో గత స్మృతులను నెమరు వేసుకున్నారు. సోమేశ్‌ని ధైర్యాన్ని కోల్పోవద్దని ఆయన మనో ధైర్యాన్ని ఇచ్చారు. నరిసే సోమేశ్వరరావు మాట్లాడుతూ ఢిల్లీ నుంచి వచ్చి ధైర్యాన్ని ఇచ్చిన రఘురాం కి కృతజ్ఞతలు తెలియజేశారు.రఘురాంతో పాటు పరామర్శించడానికి బిజెపి రాష్ట్ర నాయకులు టీ భోగేశ్వర రావు, బిజెపి అసెంబ్లీ కో కన్వీనర్ రామగాని సత్యనారాయణ బిజెపి పెంటపాడు మండల అధ్యక్షుడు దత్తు ప్రసాద్, ఆరాధ్యుల అంజి, తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# అవినీతి రాజ్యానికి చక్రవర్తి జగన్ రెడ్డి

- మహిళలను మభ్య పెడుతున్న ఎంఎల్ఏ శ్రీ రంగనాథరాజు
- మాజీ మంత్రి పితాని సత్యనారాయణ



**పెనుగొండ,మేజర్‌న్యూస్:**నాలుగేళ్ల జగన్‌రెడ్డి ప్రభుత్వంలో లిక్కర్ ,ఇసుక, మద్యం మాఫియా తో జగన్ ప్రభుత్వం లూటీ చేసిందని మాజీ మంత్రి పితాని సత్యనారాయణ మండిపడ్డారు.ఆదివారం మండల కేంద్రమైన పెనుగొండలోని శివాలయం వీధి,గుబ్బలగుడెం,చిన్నవారి పాలెం, రామినీడి వారివీధి,బీడు,ప్రాంతాల్లో ప్రజల వద్దకు పితాని ఎన్నికల ప్రచార పాదయాత్రను నిర్వహించారు. అడుగడుగునా మహిళలు నీరాజనాలు పలుకుతూ హారతులు పట్టారు. ఏప్రిల్‌లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటేసి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని మాజీ మంత్రి పితాని సత్యనారాయణ ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా పితాని సత్యనారాయణ మాట్లాడుతూ అవినీతి రాజ్యానికి రారాజు జగన్ మోహన్ రెడ్డి అని,లిక్కర్ ద్వారా లూటీ ,సాండ్ లూటీ ,మూడుసార్లు పెంచిన కరెంటు బిల్లులతో లూటీ ,చెత్త పన్ను లూటీ చేశారని ఆరోపించారు. ఒకపక్క సంక్షేమ బటన్ నొక్కుతూ మరొకపక్క రెట్టింపు సొమ్మును లూటీ చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు స్థానిక శాసనసభ్యుడు ఐకేపీ అధికారులను ,సీఏలను బ్లాక్ మెయిల్ చేసి డ్వాక్రా మహిళలను తూర్పు పాలెం తన కార్యాలయానికి రప్పించుకుని, ఎన్నికలు వస్తున్నా వేళ ఎన్నికల పండగ నిర్వహించి చీరలు, భోజనాలు పెడుతూ మహిళలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ మల్లుల లక్ష్మీనారాయణ,మాజీ సర్పంచులు ఛాంబర్ అధ్యక్షులు పిల్లి సత్తిరాజు,మండల పార్టీ అధ్యక్షుడు వెలిచేటి బాబు రాజేంద్రప్రసాద్,మాజీ జెడ్పిటిసిరొంగల రవికుమార్,మండల కార్యదర్శి గుత్తుల లోకేష్ ఆచంట నియోజకవర్గ పరిశీలికులు రుద్రరాజు వెంకటరామరాజు, సర్పంచ్ నక్క శ్యామల సోనీ శాస్త్రి , బీసీ సాధికార కమిటీ నరసాపురం పార్లమెంట్ అధ్యక్షులు చలుమూరి శ్రీనివాస్,లీగల్‌సెల్ మండల అధ్యక్షులు వేంద్ర రవికుమార్, జనసేన జిల్లా ఉపాధ్యక్షులు వెంగళ దాసు దానయ్య, జనసేన మండల అధ్యక్షుడు కొండవీటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అందించే పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



**పెదవేగి, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం అందించే పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని పలువురు బిజెపి నాయకులు తెలిపారు. ఆదివారం పెదవేగి మండలం కూచింపూడి గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చ ఆధ్వర్యంలో విశ్వకర్మ కౌసల్య యోజన పథకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పథకం ద్వారా 18 రకాల చేతివృత్తుల వారికి నైపుణ్య శిక్షణతో పాటు ఆర్థిక భరోసా కల్పించడం జరుగుతుందని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల చేతి వృత్తుల వారికి ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని, దీనిపై ప్రజలు పూర్తి అవగాహన కలిగి ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు పార్లమెంటు బిజెపి కన్వీనర్ కృష్ణ ప్రసాద్, దెందులూరు నియోజకవర్గం బిజెపి కన్వీనర్ చైతన్య, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉండవల్లి వెంకట్రావు, బిజెపి మండల అధ్యక్షులు పొన్నూరు శంకర్ గౌడ్, ఓ బీ సి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వాసుదేవరావు, ఓబీసీ మోర్చా జోనల్ ఇన్చార్జి అనిల్ ఆచార్య తదితరులు పాల్గొన్నారు.

## గీత దాటితే ఫైన్‌లు తప్పవు



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** తాడేపల్లిగూడెంలో ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద ప్రతి ఒక్కరు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని నిర్దేశించిన తెల్ల గీత దాటితే అపరాధరుసుము లు నిబంధనలను అనుసరించి పడతాయని ట్రాఫిక్ ఎస్ఐ సుబ్రమణ్యం తెలిపారు. ఈ వ్యవస్థ మొత్తం విజయవాడ నుండి నిర్వహిస్తున్నారని తెలిపారు. గత కొంతకాలంగా సిగ్నలింగ్ వ్యవస్థను నడుపుతున్నప్పటికీ సమయపాలన విషయంలో కొంతకాలం నిబంధనలను సడలించి ఉన్నాము. ప్రస్తుతం సిగ్నల్ వ్యవస్థలన్నీ అమరావతి మోటార్ వాహనం అధికారులకు అనుసంధానం చేయడం వల్ల అపరాధ రుసుము విధించబడుతుందని ప్రస్తుతం ఈ నిబంధన అమలులో ఉందని వీటిపై పూర్తి వివరాలు మాకు తెలియవలసి ఉందని సుబ్రమణ్యం ఒక ప్రకటనలో తెలియజేశారు. ద్విచక్ర వాహనదారులు నుండి భారీ వాహనాల వరకు ప్రతి ఒక్కరు తెల్లగీతను అనుసరించి ప్రయాణించాలని అలాకానిపక్షంలో మా ప్రమేయం లేకుండానే అపరాధ రుసుము విధించబడుతుందని ఇది ప్రతి వాహనదారుడు గుర్తించాలని తెలియజేశారు. ఇదే విషయమై అవగాహన కల్పించడానికి వివిధ మాధ్యమాలలో ఈ విషయాన్ని ప్రచారం చేస్తున్నట్లుగా తెలియజేశారు. దీనికి సహకరించిన మున్సిపల్ కమిషనర్ అనపర్తి శామ్యూల్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ నాయక్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు

# నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన నాయకుడు ప్రసాదరాజు

రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ నాగరాజు



**నర్సాపురం రూరల్, మేజర్‌న్యూస్ :**గతంలో పనిచేసిన ఏ ఎమ్మెల్యే అయినా నరసాపురంనియోజకవర్గ అభివృద్ధి గురించి పట్టించుకున్నారా, ప్రస్తుత ఎమ్మెల్యే ముదునూరి ప్రసాద్ రాజు నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేశారని రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ తిరుమాణి నాగరాజు అన్నారు. ఆదివారం మండలంలోని వేముల దీవిలోని ఆయన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. గతంలో పనిచేసిన బందారు మాధవ నాయుడు ప్రతి పనికి పర్సంటేజ్ తీసుకున్నారని మచ్చలేని నాయకుడిగా ఉన్న ప్రసాదరాజును ఏక వచనంతో మాధవ నాయుడు దూషించటం తగదన్నారు. తెలుగుదేశం పార్టీకి ఇన్చార్జిగా మాధవ నాయుడు పనికిరాడు అని ఆ పార్టీ దూరంగా పెట్టిందని, మూడేళ్ల పాటు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకుని, ఎన్నికలు సమీపిస్తున్న వేళ మళ్లీ తెరపైకి వచ్చి ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 4 పోర్టులు,9 ఫిషింగ్ హార్బర్లు నిర్మిస్తున్నటువంటి ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డిదక్కుతుందని నాగరాజు అన్నారు.ఈ నియోజకవర్గంలో ఇప్పటివరకు ఏ ఎమ్మెల్యే చేయనటువంటి అభివృద్ధి చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు గారు చేస్తున్నారని అభివృద్ధిని చూసి ఓర్వలేక వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారని అన్నారు. రాజకీయ నాయకుడు రాజకీయంగా విమర్శించాలి కానీ వ్యక్తిగతంగా మాట్లాడటం సరైన పద్ధతి కాదు అన్నారు. ఫిషింగ్ హార్బర్, ఫిష్ ల్యాండ్ పనులకు ఈ నెల 9నశంకుస్థాపన జరుగుతుందని,ఏడాదిన్నరకాలంలోఅవి పూర్తవుతాయని, నాగరాజ అన్నారు. ఫిషింగ్ హార్బర్ నిర్మాణానికి కేంద్రం అనుమతి ఇవ్వగానే మాధవ నాయుడు వ్యతిరేక ప్రచారం మొదలు పెట్టారని, రాజకీయంగా ఉనికి కాపాడుకోవడానికి అప్పుడప్పుడు ఇటువంటి పనులు చేస్తున్నారని విషయం ప్రజలందరికీ తెలుసు అని నాగరాజు అన్నారు. ఈ సమావేశంలో వైసీపీ మొగల్తూరు మండల అధ్యక్షులు కర్రీ ఏసు, వైస్ ఎంపీపీ తిరుమణి దుర్గ, తిరుమణి కాంతారావు, వేములదీవి ఈస్ట్ సర్పంచ్ తిరుమణి శ్రీను, తిరుమణి శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లవరం లంకలో కోడిపందాలపై పోలీసుల దాడి

- 23 మంది అరెస్టు
-26 కోళ్లు, రూ4.90 లక్షలు, 8కార్లు,30 ద్విచక్ర వాహనాలు స్వాధీనం



**నరసాపురంరూరల్,మేజర్ న్యూస్ :** కోడిపందాల స్థావరాలపై దాడులు నిర్వహించి 23 మందిని అరెస్టు చేసి, 8 కార్లు,30 ద్విచక్ర వాహనాలతో పాటు,26 కోళ్ళు,57 కత్తులు రూ.4.90 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ సిఐ గోవిందరాజు తెలిపారు.తమకు అందిన సమాచారం మేరకు ఆదివారం రూరల్ మండలం మల్లవరం లంక గ్రామంలో అనుమతి లేకుండా గుట్టు చప్పుడు కాకుండా జరుగుతున్న కోడిపందాలు స్థావరంపై తమ సిబ్బందితో కలిసి దాడి చేశామన్నారు. స్వాధీనం చేసుకున్న సొత్తును సీజ్ చేశా మని,కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ వివరించారు.

## కళలకు పుట్టినిల్లు పాలకొల్లు

వైసిపి ఇన్చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు





**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** స్థానిక క్షత్రియ సంక్షేమ పరిషత్ , శ్రీ గౌరీ శంకర్ సంగీత నృత్య కళా అకాడమీ వారి ఉభయ తెలుగు రాష్ట్రాల కూచిపూడి-జానపద నృత్య పోటీలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా పాలకొల్లు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి గుడాల శ్రీహరి గోపాలరావును సంస్థఘనంగా సన్మానించింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకొల్లు కళలకు పుట్టినిల్లు ఎందరో కళాకారులు పాలకొల్లు నుండి సినీ పరిశ్రమకు వెళ్లి అత్యుత్తమ స్థానాన్ని కైవసం చేసుకున్నారని అన్నారు, అలాగే క్షత్రియ సంక్షేమ పరిషత్తు కళాకారులను ప్రోత్సహిస్తూ వారికి ఆర్థికంగా చేయూతని ఇస్తున్నారని చాలా ఆనందదాయకమని అన్నారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ టిఎస్పిఎన్ వర్మ, భూపతిరాజు విశ్వనాథరాజు,మాంటిసోరి కళాశాల యాజ మాన్యం కె.వికృష్ణ వర్మ, రెడ్డప్ప దవ్వేజి, విన్నకోట వెంకటరమణ, ముత్యాల రామారావు, మేడికొండ రాందాసు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రంలో మూడోసారి బిజెపి ప్రభుత్వం






### ఏలూరు ఎంపీగా గారపాటి చౌదరిని గెలిపిస్తే వేగంగా అభివృద్ధి

**బుట్టాయిగూడెం, మేజర్ న్యూస్:** కేంద్రంలో మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం మూడోసారి రావడం ఖాయమని,బిజెపికి చెందిన గారపాటి చౌదరిని ఏలూరు పార్లమెంట్ సభ్యునిగా ఎన్నుకుంటే అభివృద్ధి వేగవంతం అవుతుందని జబర్దస్త్ కళాకారుడు అదిరే అభి అన్నారు. బుట్టాయిగూడెం మండలంలోని పలు గ్రామాల్లో బిజెపి తరుపున పలువురు జబర్దస్త్ కళాకారులు, సినీ గాయకులు ఆదివారం సందడి చేశారు. బుట్టాయిగూడెం మండలం దొరమామిడి, అంతర్వేది గూడెం, రెడ్డి గణపవరం, బుట్టాయిగూడెం గ్రామాల్లో మోడీ నేతృత్వంలోని కేంద్ర బీజేపీ ప్రభుత్వం గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా చేసిన అభివృద్ధి గురించి, గత 16 సంవత్సరాలుగా తపన ఫౌండేషన్ ద్వారా గారపాటి సీతారామాంజనేయ చౌదరి చేస్తున్న సేవలను వివరిస్తూ జబర్దస్త్ టీమ్, సినీ గాయకులతో కూడిన బృందం విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించింది. మొదట మార్కెట్ సెంటర్‌లో జబర్దస్త్ కళాకారులు అదిరే అభి, అప్పారావు, బాబీ, వినోదిని, ఇమ్మాన్యుయేల్ హాస్య భరిత ప్రదర్శనలు ద్వారా స్థానికులను అలరించారు. సినీ గాయకులు లాస్య ప్రియ, అరుణ్ కౌండిన్య లు సినీ పాటలను ఆలపించారు. చదువు విలువ తెలిసిన ఒక రైతు బిడ్డగా తపన ఫౌండేషన్ ద్వారా 2008 నుండి పేద విద్యార్థుల చదువుకు స్కాలర్షిప్ లను అందించడం, నీటి ఎద్దడి ప్రాంతాలకు మంచినీటి ట్యాంకర్లను అందించడం, మహిళలు తమ కాళ్లపై తాము ఆర్థికంగా నిలబడే విధంగా ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు సొంత నిధులతో చేస్తున్న గారపాటి చౌదరినీ వచ్చే ఎన్నికల్లో పార్లమెంటు సభ్యునిగా ఎన్నుకున్నట్లయితే అభివృద్ధి చేసి చూపెడతారని సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్ అన్నారు. పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరై వీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొడియం శ్రీనివాసరావు, పోలవరం నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కొండేపాటి రామకృష్ణ,ఎస్ టీ మోర్చా జిల్లా అధ్యక్షురాలు వంకా కాంచనమాల తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఐదో రోజు పర్యటన



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు గత ఐదు రోజుల నుండి పట్టణంలో వార్డుల పర్యటన కార్యక్రమం జరుగుతోంది, ఆదివారం 16వ వార్డు నందు విస్తృత ప్రచారం నిర్వహించారు, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎలమర్తి మోహన్రావు, పాలకొల్లు నియోజకవర్గ సమన్వయకర్త కొలుకులూరి అర్జున్ రావు, చింతపర్తి జయ బాబు, జొన్నలగడ్డ బంగారు రెడ్డి ముడకల గోపాలరావు తదితరులు పర్యటించారు, పత్రాలు పంచుతూ కాంగ్రెస్ పార్టీవిధి విధానాలను ప్రజలకు తెలియజేశారు,

సూర్య
పశ్చిమ గోదావరి
సోమవారం
5 ఫిబ్రవరి 2024




## కాపు సంక్షేమ మహిళాసేన అధ్యక్షురాలిగా శ్రీదేవి ప్రమాణ స్వీకారం

**ఏలూరు, మేజర్‌న్యూస్:** ఏలూరు నగర కాపుసంక్షేమ మహిళాసేన అధ్యక్షురాలిగా సూదాబత్తుల శ్రీదేవి చేత రాష్ట్ర మహిళాసేన అధ్యక్షురాలు కరణం కళావతి ప్రమాణ స్వీకారం చేయించారు. సభకు అధ్యక్షత వహించిన జిల్లా కాపుసంక్షేమసేన అధ్యక్షులు పులి శ్రీరాములు.మాట్లాడుతూ కాపుల ఐక్యత కు కృషిచేస్తున్నామన్నారు. కాపుసంక్షేమసేన రాష్ట్ర నాయకులు గంధం లక్ష్మీ సత్య శేఖర్,డా.బూరగడ్డ శ్రీనాథ్,హైదరాబాద్ కాపు సంఘం అధ్యక్షులు ఆకుల వెంకటరమణమూర్తి మాట్లాడుతూ కాపుసంక్షేమసేన వ్యవస్థాపక అధ్యక్షులు చేగొండి హరిరామజోగయ్య అడుగుజాడల్లో నడుస్తూ ఏలూరు జిల్లా ను రాష్ట్రం లో అగ్రభాగాన నిలిపిన పులి శ్రీరాములు ను అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి బడేటి చంటి, ఆరా శేషు, ఈశ్వరి బలరాం, పూజారి నిరంజన్, చోడే వెంకటరత్నం తదితరులు ప్రసంగించారు. సూదా బత్తుల రాజేష్, హరీష్ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. సూదా బత్తుల శ్రీదేవితో నిపలువురు సత్కరించారు. మరో వంద మంది కాపు ప్రముఖులను సన్మానించారు .

## ఉమ్మడి ప.గో. జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులుగా మద్దుల వాసు ఎన్నిక



జీలుగుమిల్లి, మేజర్ న్యూస్: ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన ఉపాధ్యక్షులుగా మద్దుల వాసు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం ఏలూరు సి ఆర్ రెడ్డి కాలేజీ ఆడిటోరియంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికలలో జీలుగుమిల్లికి చెందిన మద్దుల వాసు ఉమ్మడి జిల్లాల ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. నూతనంగా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన మద్దుల వాసు కు ఆర్యవైశ్య సంఘం నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే జీలుగుమిల్లి గ్రామానికి చెందిన గ్రామస్తులు వాసు కు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మద్దుల వాసు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. నాకు ఇంతటి అవకాశాన్ని కల్పించిన రెండు జిల్లాల ఆర్యవైశ్య సంఘం పెద్దలకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వెల్లడించారు.

# పోలవరం కేంద్రంగా ప్రత్యేక జిల్లా ఏర్పాటు చెయ్యాలి



పోలవరం, మేజర్ న్యూస్: పోలవరం కేంద్రంగా ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయాలని,విద్యా,వైద్య,వ్యాపారతదితరుఅన్నిరంగాల్లో వెనుకబడిపోయిన పోలవరం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి అభివృద్ధి చేయ్యవలసిన అవసరం ఉందని ప్రజా సంఘాల ఐక్యవేదిక జె.ఏ.సి అధ్యక్షులు నాళం గాంధీ అన్నారు. ఆదివారం పోలవరం లోని అంబేద్కర్ సెంటర్ వద్ద ప్రజా సంఘాలఐక్యవేదికనాయకులుసొబ్బన.మోహన్, దొంతల.పోసి వర్మ, పెంటపాటి.జిమ్మీ ఆధ్వర్యంలో పోలవరం కేంద్రంగా ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయాలని డిమాండ్‌తో కుల సంఘాలు,ప్రజాసంఘాలతో బహిరంగ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా నాళం గాంధీ మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టుతోఈప్రాంతంఅభివృద్ధి చెందుతుందని ,ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటారని ఆశించామన్నారు. కాని ఆశలు నెరవేరకపోగా ప్రజల జీవన ప్రమాణాలు దిగజారిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.రాజకీయాలకు,వర్గాలకు,కుల, మతాలకు అతీతంగా ప్రత్యేక జిల్లాఏర్పాటుకు, పోలవరం అభివృద్ధి చేయడానికి ప్రజలందరూ ఐక్యతతో ఉద్యమించాలని పిలుపునిచ్చారు.డిమాండ్ ల కార్య సాధనకు కార్యాచరణను రూపొందించి ప్రణాళిక ప్రకారం చిత్తశుద్ధితో ముందుకు తీసుకువెళ్తామని చెప్పారు.అడ్వొకేట్ సొబ్బన.ఆనందరావు మాట్లాడుతూ పాలకులు మారుతున్న పోలవరం అభివృద్ధి చెందకుండా నిర్లక్ష్యంకు గురవుతుందన్నారు.పంచాయితీల తీర్మానాలు చేసి ప్రభుత్వానికి పంపాలని సూచించారు.పోలవరం ప్రాజెక్ట్ కోసం నిర్వాసిత త్యాగమూర్తులకు ప్రత్యేక జిల్లా చేసి బహుమతిగా ప్రభుత్వం ఇవ్వాలని అన్నారు. కూలీ పనులు లేక ఉపాధి లేక బతుకుతెరువు కోసం వలసలు వెళ్లే పరిస్థితులు వచ్చాయని జిల్లా మేకల గొర్రెల సంఘం డైరెక్టర్ కోరసిక నాగబాబు వివరించారు. ప్రాజెక్ట్ తో పోలవరం ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నించే నాయకులు లేకుండా పోయారని ఆక్షేపించారు. కనీసం స్మశాన వాటిక లేని దుస్థితిలో ప్రజలు ఉన్నారని తెలియజేశారు.సి.ఐ.టి.యు.నాయకురాలు పి.ఎస్.ఎల్.కుమారి మాట్లాడుతు పోలవరం ప్రాంత ప్రజలకు విద్య,వైద్యం అందని ద్రాక్షగా మిగిలాయి అన్నారు.నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ప్రజల జీవన విధానం అల్లకల్లో మవుటుందన్నారు.దీనికి ప్రభుత్వ వైఫల్యం,ప్రజాప్రతినిధులలోపంఅని విమర్శించారు. తదినంతరం ఎటుగట్టు సెంటరలో మానవహారంగా నిలబడి నినాదాలు చేశారు.ఈ మానవహారం తెలుగుదేశం పార్టీ పోలవరం నియోజకవర్గం కన్వీనర్ బొరగం.శ్రీనివాస్ వచ్చి సంఘీబావం తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు అమరావతి, పోలవరం రెండు కళ్లు అని ఈ ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్నారు.టి.డి.పి పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రత్యేక జిల్లా ఏర్పాటు చెయ్యడం జరుగుతుందని హామీ ఇచ్చారు.పోలవరంను అభివృద్ధి చేయ్యడం నా భాద్యత అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘఅధ్యక్షులు పెరుమాళ్ళ. బాబు, విశ్వబ్రాహ్మణ మండల అధ్యక్షులు తుమ్మలాడ.పోసిబాబు, పంచాయతీ వైస్ ప్రెసిడెంటు కోరసిక. శ్రీను, పాస్టర్లు పి.జె. సుధాకర్,డి.డన్నిబాబు, ఎస్.టి.యు. మండల అధ్యక్షులు పూణే పోసిబాబు, యాదవ సంఘం మండల అధ్యక్షులు రాచూరి వెంకట రామకృష్ణ, మసీదు అధ్యక్షులు యాసిన్, మానవ హక్కుల రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ డేవిడ్ రాజు,తూర్పు కాపు సంఘం మండల అధ్యక్షులు చెంచాని.ప్రసాద్, తోలేటి రఘుబాబు,టూరిజం బోర్డ్ యూనియన్ అధ్యక్షులు మురళీ,మసీదు కమిటీ కార్యదర్శి షేక్.సంధాని,వంకే.భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరిగే చంద్రబాబు సభకు తరాలి రావాలి: దాసరి



ఏలూరు,మేజర్‌న్యూస్ : చింతలపూడిలో ఈ నెల 5వ తేదీ సోమవారం జరిగే 'రా కదలిరా' కార్యక్రమానికి జన సమీకరణలో భాగంగా ఆదివారం ఏలూరు ఐదో డివిజన్ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించటం జరిగింది.ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జ్,తెదేపా రాష్ట్ర కార్యదర్శి దాసరి ఆంజనేయులు మాట్లాడుతూ నా ఎస్సీ,నా బీసీ,నా ముస్లిం మైనార్టీలు అని చెప్పుకుని ఆర్థిక స్థితిగతులను, సామాజిక అవసరాలు తీర్చకుండా రాజ్యాంగబద్ధంగా ఆ వర్గాలకు వివిధ కార్పొరేషన్ల ద్వారా రావలసిన రుణాలను అందకుండా వారిపై జగన్ రెడ్డి అన్యాయం చేస్తున్నారని అన్నారు. అణిచివేసే ధోరణి లో పాలన సాగిస్తున్న సైకో జగన్మోహన్ రెడ్డిని సాగనంపాలంటే మాజీ ముఖ్యమంత్రి జాతీయ తెలుగుదేశంపార్టీఅధ్యక్షులునారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావాలని అన్నారు. చింతలపూడిలో జరిగే కార్యక్రమంలో నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటున్నారని అన్నారు. ఫాతిమాపురం అడ్డ రోడ్డుసమీపంలో ఆంటోనీ నగర్లో జరగబోవు రా కదలిరా సభకు ఏలూరు నుండి బడేటి రాధాకృష్ణయ్య (చంటి) ఆధ్వర్యంలోభారీగా తరలి వెళ్లి సభను విజయవంతం చేయాలని దాసరి ఆంజనేయులు కోరారు.ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జిలు రెడ్డి ఈశ్వరరావు, కంపా విటల్, దాలిరాజు, పరస రాంబాబు, ప్రసాద్, గంగాధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## నేటి చంద్రబాబు బహిరంగ సభకు భారీ సంఖ్యలో కదలి రావాలి



**ఉంగుటూరు,మేజర్‌న్యూస్** :5వ తేదీన చింతలపూడిలో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు పాల్గొనే రా కదలిరా బహిరంగ సభకు సంభందించి ఏలూరు పార్లమెంటు,ఉంగుటూరు నియోజకవర్గంలో ఆదివారం విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటుచేశారు ఉంగుటూరు నియోజకవర్గంలో వున్నటువంటి. ఉంగుటూరు మండలం, భీమడోలు మండలాలకి ఈ సభకి సంభందించి అబ్జర్వర్ గా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ,తాడేపల్లిగూడెం పట్టణ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్.గొర్రెల శ్రీధర్‌ని పార్టీ నియమించింది ఈ సందర్భంగా రా కదలిరా బహిరంగ సభకు సంభందించి జన సమీకరణ విషయాలపై.శ్రీధర్ అక్కడి స్థానిక నాయకులు,కార్యకర్తలతో చర్చించి.మాట్లాడుతూ.రా కదలిరా బహిరంగ సభ విజయవంతం చేయాలని కోరారు.ఈ విస్తృత స్థాయి సమావేశంలో మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు ,ఉంగుటూరు నియోజకవర్గ ఇన్చార్జి గన్ని వీరాంజనేయులు మాజీ ఎంఎల్ఎ అంగర రామ్మోహన్ రావు,మీరా తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభంలో నాయకర్



**మొగల్తూరు, మేజర్ న్యూస్** :మండలంలోని మొగల్తూరులో జనసేన పార్టీ కార్యాలయాన్ని నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి బొమ్మిడి నాయకర్, పార్టీ సీనియర్ నాయకులు డా. చినమిల్లి సత్యనారాయణ.ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగాజరిగిన సభకు మొగల్తూరు మండల పార్టీ అధ్యక్షులు కొల్లాటి గోపీకృష్ణ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా నాయకర్ మాట్లాడుతూ పార్టీ పనులు మరింత చాకచక్యంగా చేసుకునేందుకు మండలంలో పార్టీ కార్యాలయం ఏర్పాటు చేశాం అని తెలిపారు. అందరూ సమిష్టిగా కృషి చేసి జనసేన పార్టీ గెలుపే లక్ష్యంగా పని చెయ్యాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోటిపల్లి వెంకటేశ్వరరావు, వలవల నాని, ఆకన చంద్రశేఖర్, మాధంశెట్టి కోటేశ్వరరావు, నిప్పులేటి తారకరామారావు, దూది బాబు, ఇంజేటి దానం, ఘట్టెం శ్రీను, అయితం చిన్ని, బొక్కా చంటి, లక్కు బాబీ, ఉప్పులూరి రాంబాబు, మేడిధి బాబ్జి, పులపర్తి సూర్యనారాయణ, వనమాలి శ్రీను, అందే దొరబాబు, బందెల ఎలీషా, ముక్కు గిరి, పోలిశెట్టి నళిని, అందే కొండ, దాసరి కృష్ణాజి, గజ్జరపు మురళి, కొత్తపల్లి రాంబాబు, గుండాబత్తుల బాబీ, బొడ్డు త్రిమూర్తులు, తిరుమాని సామోరు, విల్లూరి వెంకటేశ్వరరావుతదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్ నిర్లక్ష్యానికి ఇద్దరు బాలుర దుర్మరణం

శోకసంద్రములో తల్లిదండ్రులు, బంధువులు





**ఆచంట,మేజర్‌న్యూస్ :** కోడేరు వద్ద ట్రాక్‌ఆటో బోల్తా పడికరుగోరు మిల్లి ముత్యాలపల్లి గ్రామానికి చెందిన నక్కా వాసుదేవ(13) కుక్కల నాగరాజు (12) సంఘటన స్థలంలో అక్కడికి అక్కడే మృతి చెందరు, మరో ఐదుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి కుక్కల విశ్వనాథం, కుక్కల కృష్ణ, నేలపూడి జయ , సుశాంత్ కుమార్, అచ్యుత్ నారాయణమూర్తిలుగా గుర్తించారు, తల్లిదండ్రులు ,బంధువులు మృతదేహాలుచూసి కన్నీటి పర్యంతం అయ్యారు, తూర్పుపాలెం నుండి ఇంటికి వెళ్తుండగా ఈ సంఘటన జరిగింది, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకునీ పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## పవన్‌తో పనిచేయడం అదృష్టంగా భావిస్తా

జనసేన సీటిస్తే పోలవరం బహుమతిగా ఇస్తా:సోదె రాజు



**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్ :** పవన్ కళ్యాణ్ తో కలిసి పని చేయడం అదృష్టంగా భావిస్తానని జనసేన పార్టీ పోలవరం నియోజకవర్గం ఆశవాహ అభ్యర్థి సోదె రాజు తెలిపారు. జనసేన పార్టీ పోలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు టిక్కెట్ కేటాయించాలంటూ జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కార్యదర్శి హరి ప్రసాద్‌కి దరఖాస్తు అందజేసినట్లు సోదె రాజు తెలియజేశారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చి ఆయనతో కలిసి పనిచేయడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని ఆయన పేర్కొన్నారు. 2019వ సంవత్సరంలో పోటీకి సిద్ధపడగా అనివార్య కారణాలవల్ల ఆగిపోవలసి వచ్చిందన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలకు పోటీకి సిద్ధంగా ఉన్నానని పార్టీ టిక్కెట్టు ఇస్తే జనసేన తరుపున గెలిచి పోలవరాన్ని బహుమతిగా ఇస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతంలోని ప్రజల సమస్యలు నిర్వాసితుల సమస్యలు తనకు తెలునని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం బుట్టాయిగూడెం మండలం నూతి రామన్నపాలెం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నానని ఆయన అన్నారు. తన స్వగ్రామమైన పోలవరం మండలం చేగొండపల్లి గ్రామమని ఉద్యోగరీత్యా బుట్టాయి గూడెం మండలంలో ఉంటున్నట్లు తెలిపారు. ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ ఖాళీ సమయాల్లో ఏజెన్సీ ప్రాంతంలోని వివిధ మండలాల్లో అనేక గ్రామాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆయన తెలియజేశారు. తనకు ప్రజల మద్దతుతో పాటు ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల మద్దతు ఉందని సీటు ఇస్తే గెలవడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు.

## నాటుసారా విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

**టి.నరసాపురం,మేజర్ న్యూస్:** నాటుసారా విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లుగా ఎస్ ఐ డి దుర్గా మహేశ్వర రావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం బండివారిగూడెం గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ప్రభుత్వంచే నిషేధించబడిన నాటు సారా విక్రయిస్తున్నాడనే సమాచారంతో ఆదివారం తన సిబ్బందితో దాడిచేసి అతని వద్ద నుండి 5లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లుగా ఆయన తెలిపారు.

# సిద్ధం సభలో పవన్ కళ్యాణ్ పై సిఎం అనుచిత వ్యాఖ్యలు

– మండిపడ్డ జనసేన ఇంచార్జ్ రెడ్డి అప్పల నాయుడు




**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శనివారం దెందులూరులో జరిగిన సభలో జగన్ మోహన్‌రెడ్డి జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఏలూరు జనసేన ఇంచార్జ్ రెడ్డి అప్పల నాయుడు మండి పడ్డారు.జగన్ రెడ్డి నువ్వు దేనికి సిద్ధం అని ప్రశ్నించారు.నీ తల్లి నీ చెల్లే నిన్ను లెక్క చేయట్లేదే ఈ రాష్ట్రంలో ఉన్న ప్రజల్ని నువ్వు ఏ విధంగా ఉద్ధరిస్తావని,అక్క చెల్లి అమ్మ అవ్వ అని అంటున్నావే సొంత తల్లిని చెల్లిని ఎందుకు గెంటేశావు.బాబాయిని మర్డర్ చేయించావు.కోడి కత్తి డ్రామా లాడి ప్రజల్ని మోసం చేసి ఐదు సంవత్సరాల నుంచి మొక్కుతున్న ఒక దళితుడి మీద కనీసం కనికరం లేకుండా చేస్తున్నావు.జైల్లో మగ్గుతున్న ఆ కోడికత్తి శ్రీను,నిన్ను గెలిపించుకోవడం కోసం నువ్వు ఆడిన డ్రామాల్లో భాగమైన ఆ కోడి కత్తి శీను మగ్గిపోవాల్సిందేనా.రాష్ట్ర ప్రజానీకం ఇవన్నీ చూడటం లేదనుకుంటున్నావా.ఈరోజు నువ్వు దేవుడి దయ ప్రజల ఆశీస్సులు అని అంటున్నావే.2019లో కూడా నీ మాటలు నమ్మిన ప్రజల్ని నట్టేట ముంచింది నువ్వు కాదా.నువ్వు ఏదైనా మాట నిలబెట్టుకున్నావా అని ప్రశ్నించారు. మీడియా సమావేశంలో నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీనరేష్, ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్, కార్యదర్శులు కందుకూరి ఈశ్వరరావు, బొత్స మధు, ఎట్రించి ధర్మేంద్ర, మీడియా ఇంచార్జీ జనసేన రవి, కోశాధికారి పైడి లక్ష్మణరావు నాయకులు వీరంకి పండు, రెడ్డి గౌరీ శంకర్, బొద్దపు గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# దొర మనసు ఎంతో మక్కువ

**పొలం అమ్మి సేవా కార్యక్రమాలకు, గిరిజనులకు చేయూత**



**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్:** సొంత లాభం కొంత మానుకొని పొరుగు వారికి తోడుపడవోయ్ అన్న గురజాడ అప్పారావు గారి మాటను నిలబెడుతున్నారు. రంజిత్ కుమార్ దొర తన సొంత పొలాన్ని అమ్మి పేద ప్రజలకు దుప్పట్లు చీరలు, వాలీబాల్ కిట్లు పాఠశాలల్లోని విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు ప్రతి ఏడాది వేసవిలో చలివేంద్రాలు ఏర్పాటు వంటి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పోలవరం మండలానికి చెందిన రంజిత్ కుమార్ దొర తన తండ్రి చేసిన సేవా కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకొని రంజిత్ కుమార్ వాటిని కొనసాగిస్తున్నారు. గత 20 సంవత్సరాల క్రితం ఆప్తమిత్ర స్వచ్ఛంద సేవా సంస్థని ఏర్పాటు చేసి ఆ సంస్థ పేరుతో నియోజకవర్గాల్లోని చాలామంది పేద ప్రజలకు ఆర్థికంగా చేయూతనిచ్చారు.పోలవరం ప్రాజెక్టులో అధికారులు అక్రమాలకు పాల్పడితే వాటిని వెలికి తీయడంలో ఆయన కన్నా సాటి ఎవరూ లేరని చెప్పవచ్చు. వెలుగు శాఖలో అవినీతిపై స్వచ్ఛందంగా నిరాహార దీక్ష చేశారు. సమాజ సేవ కోసం పాటుపడిన వ్యక్తుల్లో ఒకరిగా నిలిచారు. ఆర్థికంగా డబ్బులు లేకపోయినా పేరులో ఉన్న దొరతనం సేవా కార్యక్రమాల రూపంలో ముందుకు తీసుకు వెళుతుంది. ఆయన చేసే సేవా కార్యక్రమాలకు అవధులు లేవని చెప్పవచ్చు. ఏజెన్సీ ప్రాంతంలోని సేవా కార్యక్రమాల కోసం ప్రజా సమస్యల కోసం పనిచేస్తున్న ఏకైక స్వచ్ఛంద సంస్థగా చెప్పుకోవచ్చు. పోలవరం నియోజకవర్గంలో రంజిత్ కుమార్ దొరకి ఒక ప్రత్యేకమైన స్థానం ఉందని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. పార్టీలకు అతీతంగా చేస్తున్న ఈయన సేవ విలువ కట్టలేనిదని పలువురు కొనియాడుతున్నారు.

## ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్‌ను సాధించిన ఉల్లంపర్రు మాంటిస్సోరీస్ స్కూల్




**పాలకొల్లు,మేజర్‌న్యూస్:**ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ ను సొంతం చేసుకున్న ఉల్లంపర్రు మాంటిస్సొరిస్ స్కూల్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు అందిచే అత్యంత ప్రతిష్ఠతమైన ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ తో పాటుగా మరో 3లో మరొక 3 సరికొత్త రికార్డ్స్ ను సొంతం చేసుకుంది భారదేశంలో అతి పెద్ద సైన్స్ ప్రదర్శనగా 632 ప్రాజెక్ట్స్ తో, 650 మంది విద్యార్దులతో, 1 కిలోమీటర్ పొడవున ఏర్పాటు చేసిన ఈ సైన్స్ ప్రదర్శన గా తెలుగు బుక్ ఆఫ్ రికార్డుస్ దక్కించుకున్న ఉల్లంపర్రు మాంటిస్సోరీస్ స్కూల్ వారికీ ముందుగా అభినందనలు తెలియజేసారు.ఈ సందర్భంగా ఇండియా బుక్ ఆఫ్ రికార్డుస్ అగ్రికల్చర్ శాస్త్రవేత్త డా.కే సరళ మాట్లాడుతూ ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో ఇప్పటి వరకు 40,000 మందికి చోటు దక్కిందని కాని ఇటువంటి అరుదైన రికార్డ్ ను సొంతం చేసుకున్నది మాత్రం ఉల్లంపర్రు మాంటిస్సోరీస్ స్కూల్ అని ఇక్కడ ప్రతి ఒక్కరుకూడా చాలా మంచి ప్రోజెక్టేస్ పెట్టారు అని అంతేకాదు విద్యార్దులు పెట్టినటువంటి ప్రోజేక్టేస్ లో పిజికల్ సైన్స్, బయాలజీ, సోషల్, మథమేటిక్స్ ప్రతి ఒక్కరికి ఉపయోగకరమైన్ పాత్యంసలలోని విషయాలు గురించి ఏర్పాటు చెయ్యడమే కాకుండా అనర్గళంగా మాట్లాడుతున్నారని అన్నారు, అంతేకాదు ఈ విద్యార్దులను చూస్తుంటేనా భాల్యం గుర్తొచ్చిందని అన్నారు ఈరోజుల్లో తల్లిదండ్రులు మార్కులు, ర్యాంకులు సొసైటీలో చూపించుకోవడానికి మాత్రమే ఉపయోగపడతాయని ఇటువంటి సైన్స్ ఫెయిర్‌లో పాల్గొనడం వలన విద్యార్దుల ప్రతిభను కనభార్చడానికి మంచి వేదిక అవుతుందని తప్ప పిల్లలకు ఇటువంటి విషయాల పై అవగాహన కలిపించాలని అన్నారు.ఉల్లంపర్రు మాంటీ స్సోరీస్ అధినేతలు అకడమిక్ డైరెక్టర్ మద్దాలవాసుకి,సెక్రెటరీ, కరస్పాండెంటు మద్దాలరాంప్రసాద్,స్కూల్ ప్రిన్సిపాల్ వసంత లక్ష్మి అందించారు,

## అగ్ని బాధితులకు ప్రభుత్వం తరపున ఆదుకుంటాం



**యలమంచిలి, మేజర్ న్యూస్:** మండలం యలమంచిలి గ్రామంలో నిన్న రాత్రి జరిగిన అగ్ని ప్రమాదం ఘటన స్థలానికి మరొకసారి వెళ్లి బాధితుడు కొడపాటి వెంకటేశ్వరరావుని కలిసి జరిగిన సంఘటన చాలా దురదృష్టకరమని తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని విచారం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ పాలకొల్లు నియోజకవర్గం గుడాల గోపి అన్నారు.రైతు పోరుబాట పాదయాత్ర అంటే బాధతో రావాలిగాని ఆనందంతో డప్పులు కొట్టుకుంటూ టపాసులు అవుట్లు పేల్చుకుంటూ రాకూడదని అన్నారు. ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు రైతు పోరుబాట పాదయాత్ర అంటే రైతులకు మంచి జరిగేలా చేయాలి కానీ ఇలా రైతులు నష్టపోయేలా చేయకూడదని గోపాలరావు అన్నారు,ఈ కార్యక్రమంలో దెందు లూరు నియోజకవర్గం పరిశీలకులు డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీతీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధితు కుటుంబాలకు అన్ని విధాల ప్రభుత్వం ఆదుకునేలా కృషి చేస్తానని ఆధైర్య పడవద్దు అని భరోసా కల్పించరు. ఈ కార్యక్రమంలోఎంపీపీ రావుల వెంకటరమణ బుజ్జి సొసైటీ చైర్మన్ చివటం నాగేశ్వరావు , గ్రామ అధ్యక్షుడు మల్లుల బుజ్జి , గవర్నమెంట్ బోర్డ్ మెంబర్ చెన్ను విజయ్ , ఉనికేల శ్రీను , తదితరులు నాయకులు కార్యకర్తలు ఈ సంఘటనపై అగ్రహం వ్యక్తం చేశారు

## కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పద్మశ్రీ ఇనాక్‌కు సన్మానం



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** తెలుగు భాషలలో అన్ని ప్రక్రియలలో తన రచనల ద్వారా సమాజాన్ని ప్రభావితం చేసిన తెలుగు సాహితీ చైతన్య మూర్తి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పద్మశ్రీ కొలకలూరి ఇనాక్ మండలంలోని పంగిడిగూడెం హైస్కూల్ కు తెలుగు పండిట్ డాక్టర్ మద్దాల పెద్దిరాజు ఆహ్వానం మేరకు విచ్చేసిన ఆయన కు హెచ్ ఎం పి సురేష్ ఉపాధ్యాయులు విద్యని విద్యార్థులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఇకాన్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ బాల్యంలో తాను కష్టపడి చదివి ఆకలి బాధలను, వివక్షతను, ఎదుర్కొని ఉపకులపతి పద్మశ్రీ వరకు ఎదిగిన తీరు ఆయన విద్యార్థులకు వివరించారు. ముఖ్యంగా 10వ తరగతి విద్యార్థులకు వ్యక్తిత్వం, వికాసం గురించి చెబుతూ జీవితంలో లక్ష్యసాధన విద్యార్థి దశలోనే ఏర్పాటు చేసుకొని మనసులో గట్టి సంకల్పంతో విజయాలను అందుకోవాలని జీవితంలో కష్టపడి ప్రశ్నించే వారికి ఈ ప్రపంచం అంతా సహాయపడుతుందని గొప్ప తాత్విక సందేహాన్ని ఆయన విద్యార్థిని విద్యార్థులకు అందించారు.9వ తరగతి తెలుగు పాఠ్యపుస్తకాలలో ఇనాక్ రచించిన “కొలిమి”కథలోని సామాజిక అంశాలను అభిషేక్, అనిల్ ఆయనకు చక్కగా విశ్లేషించారు.తెలుగు సాహిత్యంలో వచ్చే కథలు, కవితలు, చదివి సామాజిక స్పృహ అలవర్చుకోవాలని హితువు పలికారు.ఆయనను హెచ్‌ఎంపి సురేష్,పెద్దిరాజు,శిరీష ,ప్రభాకర్ రావు, రమేష్,, స్కూల్ ఉపాధ్యాయులు,విద్యార్థులు, దృశ్యాలువతో సత్కరించారు.

## అప్పుల బాధ తాళలేక భార్యాభర్తల ఆత్మహత్య





**పెనుగొండ, మేజర్ న్యూస్ :** పశ్చిమ గోదావరి జిల్లాలోని పెనుగొండ మండలం సిద్ధాంతం గ్రామంలో దారుణం జరిగింది.సాలివారి పేటలో అప్పుల బాధలు తాళలేక భార్యాభర్తలు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నరు, దంపతులు పడవల సత్యనారాయణ (53) పడవల లక్ష్మిగా గుర్తించారుఘటనా స్థలంలో సూసైడ్ నోట్ లో మా చావుకి ఆర్థిక లావాదే కారణం అని అన్నారు,సంఘటన స్థలానికి చేరుకునీ పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాలను తణుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.